# గన్‌మ్యాన్

వి.పి.బి.నాయర్

**గన్‌మ్యాన్' అనే తెగకు ఒక చిన్న కొమ్ముంటుంది. దాన్ని రెండు చేతులతో పట్టుకోవాలని పైనుండి ఆదేశాలున్నాయి.**

**కానీ సర్వదా అలా పట్టుకునే వుంటే చేతులు అలసిపోవా! అందుకే అప్పుడప్పుడు వాళ్ళు దాన్ని ఒక ఆభరణంలాగా...**

శంకరుడికి ఉరగం, వైద్యుడికి స్టెతస్కోపు వున్నట్టుగా మెడలో ధరిస్తారు.

అయ్యో! పాఠకులారా! ఈ తెగను పరిహసించాలనే ఉద్దేశ్యంలేదు. గన్‌మ్యాన్ అంటే సాక్షాత్ గన్‌మ్యానే. అంటే యాంత్రిక తుపాకీ ధరించువాడు. అతను ఎల్లప్పుడు ఎంతో మెళుకువగా వుండాలి. అందుకే అతన్ని ఒక హరణంతో పోల్చినా ఏం తప్పులేదు. జింక గడ్డి తింటున్నప్పుడు లేక ఆకులు నెమరు వేస్తున్నప్పుడు లేక నీళ్ళ త్రాగుతున్నప్పుడు కూడా దాని అందమైన కళ్ళల్లో భయము, పరిసరాలను వీక్షించే జాగ్రతాభావం ఎల్లప్పుడూ ప్రస్ఫుటమవుతూ వుంటుంది. గన్‌మ్యాన్ అని చెప్పే ఈ కొత్తరకం పోలీసువాళ్లకు కూడా అలాంటి కళ్ళే అవసరమేకానీ కళ్లను చూసి కాదుకదా నియమ పాలకుల్ని ఎంపిక చేసేది.

పాత కాలం రోజుల్లో గన్‌మ్యాన్ అనే తెగను చూడడానికి కూడా వీలుండేదికాదు. ముఖ్యమంత్రికిగాని, హోమ్ శాఖామాత్యులకుగానీ గన్‌మ్యాన్ వున్నా కూడా వాళ్ళు స్పెషల్ బ్రాంచి నుంచి వచ్చేవారు. వాళ్ళు మఫ్టీలో వుండేవారు. వాళ్ల చేతుల్లో వుండే ఆయుధం బయటకు కనిపించకుండా వుండాలని పాతరోజుల్లో ఆదేశాలు వుండేవి. ఈ కాలంలో గన్‌మ్యాన్‌ను అలా ఏ వస్తువు కూడా దాచి వుంచాల్సిన అవసరంలేదు. అతనికి ఏదైనా 'పల్లపిల్లి' అనిగాని, 'భయంకరమైన కుక్క' అనిగానీ ఏదైనా పేరిచ్చి ఒక ప్రత్యేకమైన వేషమిచ్చి దిగంబరులుగా నడిపించడమే ఈ కాలం విధానం.

పాత రోజుల్లో ప్రెసిడెంట్‌గానీ, ప్రధానమంత్రిగాని సందర్శనాలకు వచ్చేటప్పుడు ఎక్కువ పోలీసువాళ్లు ఆ పరిసరాల్లో వుండకూడదనే ఆదేశాలు వుండేవి. కానీ ఈ రోజుల్లో ఏ వివిపి వచ్చినా రకరకాల ఆటోమ్యాటిక్ లేక సెమీ ఆటోమేటిక్ ఆయుధ విశేషాలు ధరించి ప్రత్యేక విభాగాల పోలీసువాళ్లు మామూలు పోలీసువాళ్ల సంఖ్యకంటే ఎక్కువగా కనిపించడమే కొత్త స్టయిలు. బహువిధ విభాగాలకు చెందిన మఫ్టీ పోలీసులు వుండడంవల్ల అలాంటి వేషం ఏదైనా ధరించి ఒక ప్రత్యేక విభాగం భీకరులు కూడా వాళ్లతో కలిస్తే దానికి ఎవరు కూడా అభ్యంతరం చెప్పకపోవచ్చు. కానీ ఈ ప్రత్యేక విభాగాల పోలీసువాళ్లంతా కలర్‌ఫోటోతో ఐడెంటిటీ కార్డు తమ తమ కోటు జేబులపైన తగిలించుకుని వుంటారనే విషయం గమనించాల్సిందే. అందుకే భీకరులు కూడా తమ తమ కలర్ ఫోటోలుగల ఐడెంటిటీ కార్డులు తగిలించుకుని వస్తే వాళ్లకు కూడా బందోబస్తుతో కేంద్ర బిందువు వరకూ వెళ్లడం కష్టంగా వుండకపోవచ్చు.

గన్‌మ్యాన్ విషయం వచ్చేప్పుడు పోస్ట్‌మ్యాన్, పోలీస్‌మ్యాన్, వాచ్‌మ్యాన్, స్పోర్ట్స్ మ్యాన్ అని చాలా పదాలు గుర్తుకు వస్తాయి. కానీ ఇంగ్లీషులో వేరే ఏదో భాష నుంచి వచ్చిన ఒక పదము తాలిస్‌మ్యాన్. దాని అర్థం ఏమిటి? తాళి అంటే అందరికీ తెలుసు. అయితే తరచుగా తాళి కట్టే అలవాటున్న ఒక మనిషే తాలీస్ మ్యాన్ అని చెబితే బుద్ధిలేని ఆ బ్రిటీష్‌వాళ్ళు ఒప్పుకోరు. వాళ్లకు తాళికట్టే ఆచారమే లేదు కాబట్టి.

కడప జిల్లాలో ఒక గ్రామ సర్పంచ్ సుబ్బారాయుడు. అతని వయస్సు ముప్పయి మూడు. నల్లగా, లావుగా దాదాపు ఐదడుగుల ఎనిమిదంగుళాలు ఎత్తున్న ఒక దున్నపోతు అతను. అతన్ని చూస్తే ఎవరికైనా భయమేస్తుంది. అతని పేరు తెలియనివాళ్ళు, అతన్ని కర్కోటకుడు అని పిలవవచ్చు. పెద్ద మీసాలున్నాయి. మూడు నాలుగు రోజులనుండి క్షవరం జోలికిపోని గడ్డం మామూలుగా అతనికి వుంటుంది. అతని దృఢమైన కండరాలుచూస్తే బాగా కసరత్తు చేసిన వాడిలాగా కనబడతాడు. అతని శరీరంలో అక్కడక్కడా కనబడే గాయాలు, మానిన మచ్చలు గమనిస్తే అతవేదో ఘోర ప్రమాదం నుండి ఎలాగో బయటపడినవాడుగా, పానిపట్టు లేక మరాఠా యుద్ధాలలో సజీవంగా పాల్గొన్నవాడిగాగాని, లేక ఒక తాటకతో మూడున్నర రోజులు పడక గదిలో గడిపిన వాడిగా మామూలు వాళ్లకు అనిపిస్తుంది. కానీ వాస్తవమేమిటి అని వెతికితే ఆ వూర్లో కొంత కాలం నుండి జరుగుతున్న కొట్లాటల్లో, కత్తిపోట్లలో అతను తన పాత్ర వహించాడని తెలుస్తుంది. రెండుమూడుసా



ర్లు అతను శ్రీకృష్ణ జన్మస్థానం ఆతిథ్యం కూడా స్వీకరించి వున్నాడు. ఇలా బహువిధ యోగ్యతలు సంపాదించుకున్న ఒక వ్యక్తి సర్వదా ఆదరణీయుడు కావడంవల్ల చాలామంది రాజకీయ నాయకులు, అతన్ని తమకు దగ్గరగా చేర్చుకున్నారు. అలాగే తాను కూడా అతనికి ప్రీతి పాత్రులయ్యారు. ఈ విషయం గురించి మన వూరి చాణక్యుడుగాని, ఇటలీ దేశపు మ్యాకివెల్లీగానీ "ఛీ ఛీ ఆ రాజీ వెధవతో ఎందుకు సంబంధం పెట్టుకున్నారు" అని అడగకుండా "సెభాష్ అసలు రాజకీయం మీకే తెలుసు" అని చెప్పి తీరుతారు.

ఈ ముప్ఫయి ఆరేళ్ల వారి భార్య వయస్సు ఇరవై ఎనిమిది. ఆమె పేరు సైరంధ్రి. (పాఠకులు దయచేసి ఈ పేరును దిద్దడానికి ప్రయత్నం చేయవద్దు. పురాణ పాత్ర పేరు సైరంధ్రి అని నాకు కూడా తెలుసు. కానీ ఇక్కడ మన హీరోయిన్ పేరు ఇలాగే వ్రాయడం తప్పదు.) పులి రామయ్యకు మేక సీతమ్మకు ఇద్దరు నాయకులు పుట్టిన ఎంతోకాలం తరువాత ఈ ఆడపిల్ల భూజాత అయింది. పులి రామయ్యకు ఒక కూతురు కలగాలని చాలా కోరికగా వుండేది. ముందు పుట్టిన ఇద్దరు సంతానాలలో ఒకరు ఆడది అయి వుంటే మూడో సంతానం కొరకు అతను చెమట కార్చేవాడు కాదు. పెళ్లి అయిన రోజు నుండే లక్ష్మిలాంటి ఒక కూతురు కలగాలని అతనికి పట్టుదలగా వుండేది. అత్యాశ వుండేది. ఆ కారణంగా ఇద్దరు నాయకులు తర్వాత కొన్ని సంవత్సరాలవరకు సీతమ్మ కడుపు పుట్టడం లేదని చూసి అతనికి నిరాశ మాత్రమేకాదు, కొద్దిగా కోపం కూడా రావడం జరిగింది.

రెండో పెళ్లి చేసుకుంటే ఎలా వుంటుందనే ఆలోచన అప్పుడప్పుడు ఆయనకు కలిగేది. ఒక ఫ్యాక్టరీలో పనిచేస్తున్న మామూలు పనివాడైన పులి రామయ్యకు ఇద్దరు భార్యలతో కాపురం చేయడానికి కావాల్సిన శారీరక బలం వుంది కానీ అంత సాంపత్తిక బలం వుండేదికాదు. అంటే అస్త్ర బలం వుందికానీ ఆస్తి బలం లేదన్నమాట. అతనికి లభించే మామూలు జీతం కాకుండా ఇంటి దగ్గరనుండి అప్పుడప్పుడు లభిస్తున్న బియ్యం, కొంత డబ్బువలన క్లిష్టత లేకుండా ఆ చిన్న కుటుంబం రోజులు గడుపుతూ వచ్చింది. ఏమైనా రెండో భార్య కావాలనే ఆలోచన, కొన్ని దుర్బల నిముషాలలో అతనిలో అప్పుడప్పుడు మెరుపులా వస్తూండేది. కానీ అతనిలో ఆ దౌర్భాగ్యం పెరిగే ముందు సీతమ్మ కడుపు సహకార భావంతో పెరగడం మొదలయింది. ఈసారి పుట్టేది తప్పక లక్ష్మియనే అతను భావించాడు. దాని కొరకు చాలా దేవుళ్లను మొక్కుకున్నాడు.

ఈ కాలపు సినిమాలలో వచ్చే శ్రీలక్ష్మి, జయలక్ష్మి, విజయలక్ష్మి, జ్యోతిలక్ష్మిలాంటి లక్ష్మికాదు ఆయనకు కావాల్సింది. సాక్షాత్ శ్రీలక్ష్మి. లేక ఐశ్వర్యలక్ష్మి అనే ధనలక్ష్మి యొక్క ఒక చిన్న ప్రతిరూపం అతని మనసులో వుండేది. ఒక కూతురు పుడితే దానిని కష్టలక్ష్మి, నష్టలక్ష్మి అనుకుంటూ వస్తున్న ఈ కాలంలో పులి రామయ్యకు ఇలాంటి ఒక కోరిక పుట్టడం మామూలు వాళ్లకు అర్థంకాని ఒక వింత విషయం.

ఫ్యాక్టరీ పరిసరాల్లో జీవనం సాగిస్తున్న పులి రామయ్యకు చేతి గడియారం వుండేదికాదు. ఇంట్లో ఒక గోడ గడియారం వుండడం మాత్రం నిజం. అతని ప్రభాతం ఒక 'షాక్'తో ఉదయించేది. ఫ్యాక్టరీ సైరన్ వినడంవల్లనే. అప్పుడప్పుడు అతను ఆలోచించేది తెల్లవారుజామున సైరన్‌కు సింహాగర్జన


గట్టితనము ఎలా వస్తుందని! ఫ్యాక్టరీలో వినబడే సైరన్ననుసరించే పులి రామయ్య తన దైనందిన కార్యక్రమాలకు రూపమిచ్చేవాడు.

తన ప్రియపుత్రిక భూజాత అయిన సమయంలోనే ఆ ఫ్యాక్టరీ సైరన్ మ్రోగడం కూడా సంభవించింది. అది ఎంతో శుభసూచకమని పులి రామయ్య చాలామందితో చెప్పడం జరిగింది. పెద్దగా చదువు వంటపట్టని పులిరామయ్యకు అతని మిత్రుల్లో ఒకడు తన పురాణ పాండిత్యాన్ని వెలగబెడుతూ అదృష్టవంతురాలైన ఈ పాపకు ఒక సార్థక నామధేయాన్ని ఎన్నిక చేసాడు. ఆ పేరే 'సైరంధ్రి'. ఆ పేరు విన్న పులిరామయ్య పెద్దపులిలా నాట్యం చేయకుండా ఉండలేకపోయాడు. మహాభారత కాలంలో కూడా సైరన్ వుండేదని, అది మ్రోగేటప్పుడు పుట్టిన ఆడపిల్లలకు సైరంధ్రి అన్న పేరే పెట్టేవారని తెలుసుకున్న పులి రామయ్యకు ఆనందంతో రోమాంచం కలిగినప్పుడు అతని శరీరంలోని రోమమైనా విభిషణాయితవంతో లేచి నిలబడకుండా వుందో లేదో అన్న విషయం అతనికి తెలియదు.

సైరంధ్రిది మహర్జాతకమని ఎందరో తెలివిగల జ్యోతిష్కులు తెలియజేసారు. సౌందర్యవతి, సుగుణవతి అయిన ఆమె ఒక మంత్రిగారికి భార్య అవుతుందని ఆ జ్యోతిష్కుల్లో కొందరు ప్రకటించారు.

ఆ విషయం విన్న రామయ్యకు ఒక్కసారిగా గుండెదడ మొదలైంది. అతనికి ఎన్నో సందేహాలు పుట్టుకొచ్చాయి. పాతకాలపు మంత్రులు చాలామంది జైలుకు పోయివచ్చినవారనీ, అట్లాంటి పాత జైలు చిరునామా లేని కొందరు మంత్రులు ఆ తర్వాత కూడా జైలుకు వెళ్లడం జరిగిందనీ అతనికెవరో చెప్పడం జరిగింది. ఈ విషయం విని రామయ్య విలపిస్తున్న తరుణంలో వేదాంత శిరోమణియైన ఒక జ్యోతిష్యరత్నం తన పరమ జ్ఞాన సంపద నుండి అమూల్యమైన కొన్ని రత్నాలను, ముత్యాలను అతనికి ప్రసాదించాడు.

"రామయ్యా! మేమంతా వివిధరకాల బందీలమేకదా. అయోధ్యరాముడి తండ్రి దశరథుడు






## పెళ్లి


"నిన్ను ఎంతో మంది ప్రేమించారని చెప్పావు. మరి వాళ్లలో ఎవరినీ పెళ్లి చేసుకోకుండా నన్నెందుకు చేసుకున్నావు?"

"నీలాగ పెళ్లి చేసుకుంటానని ఎవరూ ముందుకు రాలేదు!"

—డి.క్రిష్ణవర్‌బాబు (మణుగూరు)

పుత్రశోకం అనే బందీఖానాలోనే కన్నుమూసాడు. రాముడు, సీత, లక్ష్మణుడు ఈ కాలంలో బహిరంగ బందిఖానాగా చెప్పబడే అరణ్యంలో పదునాలుగు సంవత్సరాలు గడపలేదా? ఇంకా సూక్ష్మంగా ఆలోచిస్తే శ్రీరాముడు ధర్మాచరణ అనే బందిఖానాలో తన అవతార కాలమంతా ఎన్నో యాతనలు పడలేదా? అదీగాక తన ధర్మపత్ని సీతకు వివిధ రకాల కారారాగ క్లేశాన్ని అనుభవించే స్థితిని కలుగజేయలేదా? జేష్ఠ సోదరుని సేవ అనే కారాగారంలో లక్ష్మణుడు సంవత్సరాలు గడుపుతుండగా ఊర్మిళ దీర్ఘకాల నిరంతర నిద్ర అనే కారాగారంలో తన యవ్వనంలోని ముప్పాతిక





## కోరిక!

శ్రీదేవిని పెళ్లి చేసుకోబోతున్నాడంటూ పుకారు పుట్టించుకుని పడవ్‌గా గాయత్రిని వివాహం చేసుకున్న టిస్కెట్ ఫేస్ హీరో అరవిందస్వామి మళ్ళీ శ్రీదేవితో రహస్య సమావేశాలు జరుపుతున్నాడని వినికిడి! త్వరలో అరవిందస్వామి, శ్రీదేవి జంటగా ఓ చిత్రం కూడా రాబోతోంది! పెళ్ళినాడు శ్రీదేవికి దూరంగా ఉంటానని ప్రమాణం చేసిన భర్త తిరిగి శ్రీదేవి వెంటపడతాడేమోనని తెగ భయపడి పోతోంది 'గాయత్రి!... సినిమా కబుర్లు నీటి మీద బుడగలేనమ్మా..!

—కృష్ణశ్రీ

భాగాన్ని వృధా చేసుకోలేదా? మహాభారత కాలంలో పంచపాండవులు, కుంతీదేవి, పాంచాలీ పంజరంలో ఎంతోకాలం మగ్గిపోలేదా? ధృతరాష్ట్ర మహారాజు, గాంధారీదేవి అంధకార కారాగారంలో చనిపోయేవరకూ ఉండిపోలేదా? మనమంతా తల్లి గర్భంలో నవమాసాలూ ఏకాంతవాసం చేయలేదా? అదీ కొంతకాలం శీర్షాసనంలో, మనుష్యులు తీవ్ర రోగపీడితులైనప్పుడు ఆసుపత్రిలోగానీ, ఇంట్లోగానీ ఖైదీలుగానే వుంటారు. అందుకే ఈ కారాగారవాసం గూర్చి ఆలోచించి నీవు కలత చెందకు. ఏమైనా మీ అమ్మాయికి మంత్రి పదవిలో ఉన్న భర్త లభిస్తాడనే గదా సూచన! అతను సరైన మంత్రే కాకపోవచ్చు. మంత్రి హోదాగల ఒక కార్పొరేషన్ చైర్మన్ అయితే నీకు అభ్యంతరంలేదుకదా? ఏమైనా వారు జెండా పోలీసువాళ్ల రక్షణ అన్నీ వున్న ఒక అల్లుడే నీకు లభిస్తాడు. అందువల్ల ఆనందంగా వుండు. రాబోయే రోజులన్నీ నీకు ఐశ్వర్యాన్నే తెస్తాయి. అన్నీ ఆ సర్వేశ్వరుడి మహిమ విలాసం".

సైరంధ్రి చదువులో సమర్థురాలు. ఆ అమ్మాయి ఎనిమిదో తరగతి చదువుతుండగా ఇద్దరు ముగ్గురు మతిలేని మన్మధులు ఆమెను వెంటాడుతుండడంవల్ల ఈ విషయం తెల్సిన ఆమె పౌరుషం గల అన్నలు వారికి దేహశుద్ధి చేయడం జరిగింది. ఇటువంటి సమస్యలు ఇహముందు ఎదురుకాకుండా ఉండడానికి ఇంట్లో ఎలుకను చంపడానికి ఇల్లే తగులబెట్టిన చందంగా సైరంధ్రిని బడికి పంపడమే మానివేయించాడు రామయ్య.

తదనంతరం ఇల్లనే బందిఖానాలో గడపాల్సి వచ్చింది పాపం ఆ అమ్మాయికి. బయటకు పోవడానికి ఆమెకు అనుమతి లభించేదికాదు. ఏవేవో చదువుతూ, వ్రాస్తూ స్వేచ్ఛాతరుణం కోసం ఆమె ఎదురుచూసేది.

తలరాత చెరిపితే పోతుందా అన్న పలుకును సార్థకం చేయడానికన్నట్లేమో ఆ సంఘటన జరిగింది.

నాలుగు సంవత్సరాలుగా పురుషాక్షుల ప్రమాదం నుండి రక్షించిపెట్టబడ్డ సైరంధ్రి దేవాలయ ఉత్సవం రోజు సుబ్బారాయుడు కంటబడింది. మత్తు కలిగించే ఆమె విశాల నయనాలా? మయూర పింఛం లాటి ఆమె నీలి దీర్ఘకేశాలా? లేక మైమరపించే ఆమె మందస్మితమా? ఇందులో ఏది అతడ్ని ఆకట్టుకున్నదో ప్రత్యేకించి చెప్పడం కష్టం. ఆమె ఏకైక పితృపాదులు, ఇరువురు జేష్ఠ భ్రాతలు సమక్షంలో కామప్రకోపంతో వళ్లు మర్చిపోయిన... పరిసరాలను మర్చిపోయిన... మానమర్యాదల్నే మర్చిపోయిన ఆ సుబ్బారాయుడు ఒక్కసారిగా ఆమె మణికట్టును గట్టిగా పట్టుకున్నాడు. ఆ పట్టును వదిలించుకోవడానికి సైరంధ్రి ఎంతగానో ప్రయత్నించింది. ఆవేశంతో ఊగిపోయే పులి రామయ్య, అతని ఇద్దరు ప్రాయపు కుమారులు ఆ కామోన్మ

తుని ఉడుం పట్టు నుండి సైరంధ్రిని విడిపించడానికి భగీరథ ప్రయత్నమే చేసారు. కానీ సుబ్బారాయుడి కుడి అరచేయి, ఆ అమ్మాయి కుడి చేయి మణికట్టుపై ఫెవికాల్ అంటించినట్టు సాక్షాత్తు దేవాధిపతి ఐరావతం వచ్చి గుంజినా విడివడి రానట్లూ ఇరవై ఒక్కరోజుల్లో మకరం_కరిరాజు కాలును కరచి పట్టుకున్నట్లు ఎంతో బలిష్టంగా, పటిష్టంగా అతుక్కుపోయి వుంది. చెయ్యి పచ్చడి అయిపోయినంతగా ఆ అమ్మాయి బాధపడింది. ఆమె వెక్కి వెక్కి ఏడ్చింది. పులి రామయ్య, ఆయన తనయుల ప్రహారవర్షం సుబ్బారాయుడ్ని ముంచివేస్తుండగా తన నాయకుడ్ని రక్షించాలన్న ఆరాటంతో నలుగురైదుగురు యువకులు ఆవైపుగా పరుగెత్తుకొచ్చారు. కానీ అప్పటికే సుబ్బారాయుడు ఆ అమ్మాయి చేయి పట్టుకు వదిలేసాడు. సుబ్బారాయుడు రెండడుగులు వెనక్కి వేసి రివాల్వర్ తీసి పులి రామయ్యను, పులిపిల్లల్ని "మీరు ఇంకొక్క అడుగు ముందుకువేసినా కాల్చి పారేస్తాను" అంటూ హుంకరించాడు. ఇంకా అక్కడ వుండడం సమంజసం కాదని పులి రామయ్య అతని సంతానం రంగం నుండి నిష్క్రమించారు. వెనుక నుంచి సుబ్బారాయుడు పగలబడి నవ్వుతూ "మామా ఏనాటికైనా మీ అమ్మాయి నా సొంతమే, పట్టిన చేయి విడవడం అనేది నా స్వభావమే కాదు" అన్నాడు. మళ్లీ ఒకసారి సుబ్బారాయుడ్ని తన్ని వద్దామని ఆ పులి బిడ్డలకు అనిపించింది. కానీ తుపాకీతో ఆడుకోవడం పెద్దపులికిగానీ, చిన్నపులికి గానీ అంత శ్రేయస్కరం కాదని వాళ్లకనిపించింది. అందువల్ల ఇంటివైపుగా ఫస్ట్‌గేర్‌లో నడిచిపోతున్న వాళ్లు టాప్‌గేర్‌కు చేరుకున్నారు.

సుబ్బారాయుడు అనుకున్నది సాధిస్తాడు. చెప్పేది చేసి చూపిస్తాడు. ఆ జిల్లాకు చెందిన ఒక మంత్రి ఒకనాడు పులి రామయ్యను పిలిచి అతిథి మర్యాదలు చేసి ఈ విధంగా ఉపదేశం చేసాడు. "మీ అమ్మాయిని శీఘ్రమే సుబ్బారాయుడికిచ్చి వివాహం జరిపించడం మీ కుటుంబానికి చాలా మంచిది. అంత మంచి యువకుడు, పౌరుషవంతుడు, శక్తిమంతుడు ఈ జిల్లాలో మరొకడు దొరకడు."

నవనాడులూ కుంగిపోయిన పులి రామయ్య కలత చెందుతూ "కానీ సార్. నా సైరంధ్రికి ఒక మంత్రి వరుడుగా లభిస్తాడని ఎందరో జ్యోతిష్కులు చెప్పారు సార్. అటువంటప్పుడు ఈ రౌడీ చేతిలో నా పిల్లనెలా పెట్టను?" తక్షణమే ఏడవాలా, కొంచెం పేదదీరి ఏడవాలా అన్న సందిగ్ధ స్థితిలో వుండిపోయాడు పులిరామయ్య.

"పిచ్చి పులి రామయ్యా! నీకే కలికాలం గూర్చి బొత్తిగా ఏమీ తెలియదు. ఈ సుబ్బారాయుడంటే ఎవరని అనుకుంటున్నావు? అతను ఒక మంత్రి కాదని నీ అభిప్రాయమా? అతనికేం తక్కువ? మంచి ఇల్లులేదా?కారులేదా? పలుకుబడిలేదా? అతనమకున్నది ప్రభుత్వంలో జరగదా? మందీ మార్బలం అతనికి లేదా? సరే అతని కారుమీద ప్రభుత్వ జెండా లేదే అనుకో. కానీ కావాలనుకుంటే కారుకు పార్టీ జెండా తగిలించుకోవచ్చుకదా? అంతేకాదు. సుబ్బారాయుడు మంత్రి కావాలనుకుంటే కాలేడని నీకేమైనా సందేహముందా? అతనికి మేం అవసరం లేకపోయినా అతని అవసరం మాకెంతో వుంది. మంత్రులమైన మేము అసలు సిసలు ఖైదీలం. కానీ అతను స్వేచ్ఛాజీవి. ఎక్కడికైనా ఎప్పుడైనా పోగలడు రాగలడు. ఈ పార్టీ కాకపోతే వేరే పార్టీలో చేరినా అతనికి కించిత్తు కూడా నష్టం వాటిల్లదు. ఒక్కమాటలో చెప్పాలంటే అతను మంత్రేకాదు. సాక్షాత్తు మకుటంలేని మహారాజే" అంటూ ఉపదేశించి ఆ వివాహానికి పులి రామయ్యను ఏదో విధంగా ఒప్పించగలిగాడు మంత్రి. ఈ వివాహ విషయంలో సైరంధ్రికి ఎటువంటి అభ్యంతరమూలేదు. ఆ 'ముష్టిపట్టు'ను తలచుకున్నప్పుడల్లా ఆమెకి పులకరింత కలిగేది.

సైరంధ్రి సుబ్బారాయుడుల వివాహం చాలా వైభవంగా జరిగింది. ఖర్చులో ఎక్కువ భాగం సుబ్బారాయుడు వైపు నుండే వచ్చింది. ఐదుగురు మంత్రులు కూడా హాజరవడం పెళ్లి ప్రత్యేకత.

పది సంవత్సరాల వైవాహిక జీవితంలో విచారించవలసిన పరిస్థితే సైరంధ్రికి ఎదురుకాలేదు. ఆ దంపతులకు బాకుల్లాంటి ఇరువురు పుత్రులు కలిగారు. వివాహం తరువాత ఎటువంటి గొడవల్లోనూ తలదూర్చలేదు సుబ్బారాయుడు. పైగా శాంతంగా వ్యవహరించడం కూడా అలవాటు చేసుకున్నాడు. అయినా అతని నాయకత్వానికి మాత్రం ఏ లోపం కలుగలేదు. గ్రామసర్పంచ్ పదవికి అతనితో పోటీపడే మగాడెవ్వడూ ఆ పల్లెటూళ్లో ఇంకా పుట్టలేదు.

మంత్రులు, ఎమ్మెల్యేలు 'గన్‌మ్యాన్' అనే అలంకారంతో తిరుగుతూ వుంటే సుబ్బారాయుడికి ఏమీ వింతగా అనిపించలేదు. కానీ ఆ జిల్లాలోని కొంతమంది ఛోటా నాయకులకు కూడా గన్‌మ్యాన్ కొత్తగా ఏర్పాటు కావడం చూసి తనక్కూడా అటువంటి ఏర్పాటు లభిస్తే బాగుంటుందన్న ఆలోచన కలిగింది సుబ్బారాయుడికి. ఆలోచన కలగాలేగాని సుబ్బారాయుడు విషయంలో ఆటంకమేముంటుంది?

సుబ్బారాయుడుకు గన్‌మ్యాన్‌గా శేషవతారమనే ఒక శేషావతారం నియమితుడైనాడు. తానొక హెడ్‌కానిస్టేబుల్‌ననీ, తన చేతిలో ఒక ఆటోమేటిక్ ఆయుధం వున్నదనే అహంకారం సన్నటి అతని శరీరానికి తగినట్లుగా వుండే ఎండిపోయిన ముఖంలో కొట్టొచ్చినట్టుగా కన్పించేది. బయట తిరిగేటప్పుడు శేషవతారాన్ని ఒక సేవకుడిగా సుబ్బారాయుడు పరిగణించినా, ఇంటిలో మాత్రం ఒక వివిపిగానే




## మందు

"నా కోసం మందు మానివెయ్యండి!" అంది కమల.

"అసలు నేను నీ కోసం మందెప్పుడు తాగాను, ఎప్పుడూ నా కోసమే తాగుతున్నాను కదా!" అన్నాడు శ్రీనివాస్.


—పి.వి.మురళీకృష్ణ (హైదరాబాద్)



## అందం!

'నా అందమే నవ్వింత వాడ్ని చేసింది.. హోల్ ఆంధ్రాలో నా ఫేసుకు ఎంత వాల్యూ ఉందో అందరికీ తెలుసు.. నవ్వే జన్మంటూ ఉంటే మళ్ళీ ఇదే అందంతో పుట్టి నటుడిగానే మీ అందరికీ కనిపిస్తాను' అంటాడు సుందరవదనుడు బాబూ మోహన్. వికృత రూపం కూడా ఒక ఎసెట్టే కొంత మందికి.. తమిళ రంగంలో 'సెంథిల్', తెలుగు రంగంలో బాబూమోహన్ ఇద్దరూ పుట్టుమచ్చ కనిపించని రంగులో అదృష్టవంతులే మరి...!

—కృష్ణాజీ



చూసేవాడు. పైకి తాను సన్నగా వున్నా తిండి దగ్గర మాత్రం తానొక వరాహావతారమే అన్నట్లుగా ప్రతిదినం భుజించే పద్ధతి అటు సైరంధ్రికి, సుబ్బారాయుడికే కాక ఇటు పిల్లలకు కూడా ఎంతో వినోదం కలిగించేది. ఏది పెట్టినా తింటాడు. ఎంత పెట్టినా ఇక చాలు అని చెప్పడు. తాడువంటి అతని శరీరంలో కొంచెం ఉబ్బుగా కన్పించేది ఒక్క ఉదర భాగమే. కొద్దిరోజుల్లోకే ఉదయం ఎక్కువైన ఉరగంలా కన్పించసాగాడు శేషావతారం. ఆ ఇంట్లో మరొక్క రెండేళ్లు కనుక అతను వుంటే మేకను సునాయాసంగా గుటుక్కుమనిపించే కొండచిలువలా మారిపోతాడేమో. తనతో సుబ్బారాయుడు ఎంత చనువుగా వ్యవహరించినా తన స్టైన్‌గన్‌ను మాత్రం ఒక్కసారి కూడా అతనికందించలేదు శేషావతారం. ఆ గన్‌ను ఎట్లా వాడాలో తెలుసుకోవాలన్న ఆరాటం సుబ్బారాయుడికి వుండేది. ఆ గన్ గూర్చి సుబ్బారాయుడికి వివరించినా మాగజైన్ బయటకు తీయకుండా మాత్రం ఎప్పుడూ ఇచ్చేవాడు కాదు శేషావతారం. ఆ ఆయుధంపై సుబ్బారాయుడికి ఏర్పడ్డ జిజ్ఞాస రోజురోజుకూ పెరగసాగింది. కానీ ఆ తిండిపోతు శేషావతారం ఏమాత్రం మెత్తపడలేదు.

సాయంత్రం వేళల్లో అయిదారు పెగ్గులు పట్టే అలవాటున్న సుబ్బారాయుడు ఒకటి రెండు పెగ్గులు శేషావతారంకు కూడా ఇచ్చేవాడు. తాగిన సమయాల్లో లభించే వేయించిన కోడి, మేక మాంసాల మీదనే శేషావతారం దృష్టంతా వుండేది.

ఒకరోజు సుబ్బారాయుడు త్రాగడం మొదలు పెట్టేసరికి రాత్రి పదిగంటలైంది. శేషావతారానికి క్కూడా అధికంగా అందించాడు. ఆ రాత్రి భోజన సౌఖ్యానికి కూడా దూరమై స్పృహ తప్పినట్లు నిద్రావస్థలోకి జారిపోయాడు శేషావతారం. తాను స్పృహ కోల్పోలేదన్న విషయాన్ని రుజువు చేయటానికన్నట్లుగా తుపాకీ పేల్చిన శబ్దంతో పోటీగా గురక పెట్టసాగాడు శేషావతారం. ఆ శబ్దమే సుబ్బారాయుడి దృష్టిని త్రాగే గ్లాసు మీద నుండి శేషావతారంపై పు మళ్లించింది. "వీడు నన్ను రక్షిస్తాడా? నేనే వీడ్ని రక్షించాలా?" అన్న సందేహం సుబ్బారాయుడిలో కలగడానికి తగిన కారణముంది. శేషావతారానికి కొంచెం ఎడంగా పడివున్న స్టైన్‌గన్ అనే తరుణి ఇంతకాలానికి ఈ దరిద్రుడి నుండి నాకు విడాకులు లభించాయన్న సంతోషంతో వున్నట్లుగా కనిపించింది సుబ్బారాయుడికి. పెద్దగా అట్టహాసం చేయాలనే కుతూహలంతోవున్న ఆ తుపాకీ తరుణిని చేతుల్లోకి తీసుకుని గుండెకు హత్తుకుని ముద్దుపెట్టుకోవడానికి ఇంకా వేచి వుండడం తనవల్లకాదని భావించాడు సుబ్బారాయుడు.

ఆ గన్‌ను చేతుల్లోకి తీసుకున్నాడు సుబ్బారాయుడు. ఎవరైనా చూసేరేమోనన్న శంక అతనికి కలిగింది. అతని కళ్లు ఆ అంధకారాన్ని చీల్చుకుంటూ నిశితంగా పరిశీలించినాయి. ఎవరెవరో నల్లరంగు ముసుగులు వేసుకుని తనను, తన చేతిలోని గన్‌నూ రెప్ప వేయకుండా చూస్తున్నట్లుగా అన్పించి భయం వేసింది.

కొంచెం తూలుతూ పడగ్గదికి చేరాడు సుబ్బారాయుడు. లైట్ స్విచ్ వేసాడు. "ది అదర్ సైడ్ ఆఫ్ మిడ్‌నైట్" ఏమిటో చదవలేని సైరంధ్రి అర్ధనగ్నావస్థలో ఆకర్షణీయంగా వుండి అర్ధ రాత్రి అవతలి నిద్రాసుఖాన్ని అనుభవిస్తూ వుంది ఆదమరచి. బాగా మద్యం సేవించివున్న సుబ్బారాయుడి దృష్టి ఇదేదీ పట్టించుకునే స్థితిలో లేదు. అతని ధ్యాసంతా ఆ గన్‌మీదే వుంది. "ఎంత గొప్పగా వుందిది. చూడడానికే ఎంతో అందంగా వుంది. నా రివాల్వర్, డబుల్ బ్యారెల్ గన్ రెండూ ఈ స్టైన్ తరుణికి కాలిగోటికి కూడా పనికిరావు. ప్రస్తుతం దాని శరీరాన్ని మొత్తం ఓమారు స్పర్శించి చూడాలి.

మంచం మీద కూర్చుని ఆ గన్‌ను ఆప్యాయంగా నిమరసాగాడు. హఠాత్తుగా ఆ గన్ ఒక్కసారి గర్జించింది. భయపడ్డ సుబ్బారాయుడు దానిని కింద పారేసాడు. కానీ అదే సమయంలో సైరంధ్రి సైరన్ మ్రోగింది. సుబ్బారాయుడుకి ఏమీ అర్థంకాలేదు. పని మనుషులందరూ పరుగెత్తుకొచ్చారు.

జరిగింది ఏమిటంటే స్టెన్‌గన్ నుంచి వెళ్లుకొచ్చిన మూడు తూటాల్లో రెండు సైరంధ్రి కుడి తొడలో నుండి దూసుకుపోయాయి. కొళాయి నుంచి నీరు జారినట్లుగా రక్తం ధారగా కారసాగింది. సుబ్బారాయుడు బాత్రూంలోకి పరుగెత్తుకుంటూ వెళ్లి కొంచెం నీళ్లు తలపై జల్లుకుని తిరిగి వచ్చాడు. ఇదేమీ తెలియని స్థితిలో గుర్రుపెట్టి నిద్రపోతున్న శేషావతారం తలపై కూడా ఒక బకెట్ నీళ్లు కుమ్మరించబడ్డాయి. తేరుకున్న కర్తవ్యనిరతుడైన ఆ హెడ్‌కానిస్టేబుల్ చటుక్కున వెళ్లి తన ఆయుధాన్ని చేతిలోకి తీసుకున్నాడు.

ఏమాత్రం ఆలస్యం చేయకుండా సమీపంలో వున్న డాక్టర్‌వద్దకు సైరంధ్రిని తీసుకువెళ్లడం జరిగింది. ఆమె అక్కడ ఓ పదిహేనురోజులవరకూ వుండిపోవాల్సి వచ్చింది. అదృష్టవశాత్తు ఆ రెండు తూటాల్లో ఏ ఒక్కటి కూడా ఆమె ఎముకలకు తగల్లేదు.


ఆ మర్నాడు శేషావతారం ఎస్పీగారివద్దకు వెళ్లి కన్నీళ్లు పెట్టుకుంటూ జరిగిన విషయంలో సగం మాత్రమే చెప్పాడు.

శేషావతారం సస్పెండైనాడు. ఈ సంఘటనపై ఒక ఎన్‌క్వైరీ కూడా జరిగింది. కానీ సుబ్బారాయుడిపై ఎటువంటి కేసూ రిజిస్టర్ కాలేదు. తనకింక గన్‌మ్యాన్ అవసరం లేదంటూ సుబ్బారాయుడు ఎస్పీగారికి రాసిచ్చిన లేఖ ఇందుకు కారణం. ఆ లేఖలో ఈ రాజకీయ ప్రబుద్ధుడు ఒక ముఖ్యమైన సూచన చేయడం కూడా జరిగింది.

"లోగడ రోజుల్లోవలే ఒక్క మంత్రులకు మాత్రమే గన్‌మెన్‌లనివ్వడంలో ఎటువంటి అనౌచిత్యం లేదు. ప్రజా నాయకులుగా చెలామణి అవుతూ ఆ ప్రజల మధ్యకు పోవడానికి గన్‌మెన్‌ల రక్షణ కోరుకునే వీళ్లు ఎటువంటి నాయకులు? తమ ప్రజల్ని వాళ్లు శత్రువులుగా భావిస్తున్నారా? మిత్రులుగా భావిస్తున్నారా? తమ మనుష్యులనుండే రక్షణ కోరుతున్న ఈ నాయకుల పద్ధతి ప్రజాస్వామ్యానికి అవమానం" అంటూ ఆ లేఖలో సుబ్బారాయుడు వివరించాడు.

కేవలం తనకు సంభవించిన అనుభవంతో ఇతర నాయకులందరికీ గన్‌మ్యాన్‌లు అవసరంలేదంటూ సుబ్బారాయుడు సూచన చేయడం అతని సంకుచిత వైఖరిని వెల్లడిస్తున్నా అతని అభిప్రాయం మాత్రం సర్వజనవాంఛితమేకదా!

*






## ఆశ...!

సాధారణంగా అరవై ఏళ్ళు దాటినా హీరోలు హీరోలుగా ఉండటం, కథానాయికలు మారిపోవడం కద్దు...! కానీ రోజా మాత్రం డిఫరెంట్‌గా స్టేట్‌మెంట్స్ ఇస్తోంది... నేను ఇంకా పాతికేళ్ళు కథానాయికగానే ఉంటాను... చూస్తూ ఉండండి నాగార్జున కొడుకు 'అఖిల్'తో నేను కథానాయికగా నటిస్తాను అంటున్నది..! కొంపదీసి 'అమృతం'లాంటిది ఏదన్నా రెగ్యులర్‌గా తాగుతోందేమో... రోజా!

—[illegible]